జూరాలకు కొనసాగుతున్న వరద

గద్వాల, సెప్టెంబర్ 10 : జూరాల ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. మంగళవారం ప్రాజెక్టుకు ఎగువ నుంచి 1,35,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా 11గేట్లు ఎత్తి 1,10,265 క్యూసెక్కులు దిగువకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లకు గానూ ప్రస్తుతం 317. 990 మీటర్లు, నీటి నిల్వ 9.657 టీఎం సీలను గానూ ప్రస్తుతం 8.591 టీఎంసీలు నమో దైంది. అదేవిధంగా ప్రాజెక్టు నుంచి జూరాల ఎడమ కాల్వకు 290, కుడి కాల్వకు 160, విద్యుత్ ఉత్పత్తికి 32,410 క్యూసెక్కు లు విడుదల చేస్తున్నట్లుప్రాజెక్టు అధికారులు వెల్లడించారు.

కృష్ణా, తుంగభద్రనదులకు..

అయిజ, సెప్టెంబర్ 10 : ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. మంగళవారం ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 72, 152, అవుట్ ఫ్లో 60వేల క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 129. 72 టీఎంసీలకు గానూ, ప్రస్తుతం 121.957 టీఎంసీల నిల్వ ఉన్నది. నారాయణపూర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 65,000, అవుట్ ఫ్లో 49, 851 క్యూసెక్కులుగా ఉన్నది. పూర్తిస్థాయి నీటినిల్వ 37.64 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 32.23 టీఎంసీలు నమోదైంది. టీబీ డ్యాం 10 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 30,491, అవుట్‌ఫ్లో 30,491 క్యూసెక్కులుగా నమోదైంది. 105. 788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 101.226 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో 36,443, అవుట్ ఫ్లో 35,800 క్యూసెక్కుల వరద నీరు సుంకేసుల బ్యారేజీకి చేరుతోంది. ఆర్డీఎస్ ఆయకట్టుకు 643 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

గణేశ్ నిమజ్జనంలో చిందేసిన ఎస్పీ

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 10 : నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వినాయకుడి నిమజ్జనంలో చిందేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో గణపతిని ప్రతిష్ఠించారు. మూడు రోజులపాటు ప్రత్యేకంగా పూజలు చేసి మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణపతిని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలిస్తుండగా బ్యాండు మేళం దరువుకు పోలీసులతో కలిసి ఎస్పీ రఘునాథ్ డ్యాన్స్ చేశారు. అనంతరం కేసరి సముద్రం చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు. నిమజ్జనోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులను ఎస్పీ కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్య, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిమజ్జనంలో చిందేస్తున్న ఎస్పీ రఘునాథ్

విద్యార్థినులకు సన్మానం

విద్యార్థినులను సన్మానిస్తున్న అధ్యాపకులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 10: హైదరాబాద్‌లోని కోటి మహిళ యూనివర్సిటీలో పీజీ సాధించిన జిల్లా కేంద్రంలోని నెల్లికొండ చౌరస్తాలోగల ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినులను మంగళవారం కళాశాల అధ్యాపక బృందం సన్మానించారు. తమ కళాశాలకు చెందిన నందిని కెమిస్ట్రీ విభాగంలో, అనిత బాటనీ విభాగంలో పీజీ సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ కమర్‌సుల్తానా తెలిపారు. విద్యార్థినులను అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, కోదండరాములు, ఉమాదేవి పాల్గొన్నారు.

అలుగులు పారుతున్న చెరువులు

తాడూరు, సెప్టెంబర్ 10 : మండలంలోని ఆయా గ్రామాల్లో కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని దుందుభి వాగుతోపాటు తుమ్మల సూరు, యత్మతాపూర్, ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి, గుంతకోడూరు, ఎంగంపల్లి, ఆకునెల్లికుదురు, పాపగల్, చర్లఇటిక్యాల, పర్వతాయిపల్లి గ్రామాల్లోని చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున వర్షాలు ఎప్పుడు కురియలేదని, ఈ సంవత్సరం అధిక వర్షాలు కురియడంతోనే చెరువులు, కుంటలు అలుగులు పారుతున్నాయి. దీంతో బోరు, బావుల్లో నీటి ఊరట కూడా పెరిగింది.

గుంతకోడూరు గ్రామంలో అలుగు పారుతున్న చెరువు

ఘనంగా ఫ్రెషర్స్‌డే

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 10 : కల్వకుర్తి పట్టణంలోని శ్రీపద్మశాలీ భవన్‌లో మంగళవారం సావిత్రిబాయి ఒకేషనల్ కళాశాల సీనియర్ విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నయూమొద్దీన్, ఎల్లికల్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం బాలీశ్వర్‌లు మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సులతో ఉన్నతంగా ఎదుగుతున్నారని ఇలాంటి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం రాజేందర్, గోపాల్, అధ్యాపకులు, నవీన్, ప్రవలిక, రహ్మత్, సిద్దార్థ, అమీర్, సుల్తాన్, విద్యార్థులు ఉన్నారు.

అచ్చంపేట వాసికి గుర్తింపు

అచ్చంపేటటౌన్, సెప్టెంబర్ 10 : ఐఎస్‌వో గుర్తింపు పొందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని మండికారి బాలజీ గుర్తింపు పొందడం పట్ల పట్టణ వాసులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగు జాతి ఆరాధ్య నటుడు నందమూరి తారక రామారావుపై నిర్వహించిన కవిత పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా పాలన మరియు వివిధ సంస్కరణలపై రాసిన కవిత్వానికి అభినందనలు తెలుపుతూ గుర్తించారు. గుర్తించినందుకు కళావేదిక రథసారథి ప్రతాప్, రమావతిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతోనే మానసికోల్లాసం : ఎస్సై

లింగాల, సెప్టెంబర్ 10 : క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్‌మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, జీహెచ్‌ఎం బషీర్‌అహ్మద్, పీడీలు వెంకటేశ్వర్లు, వసంత్, నరేందర్, పాండు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌శర్మ, నర్సింహ, రహిమ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై జగన్‌మోహన్

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

అచ్చంపేటరూరల్, సెప్టెంబర్ 10 : నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను కేంద్రంలోని బీజేపీ వక్రీకరించి కమ్యూనిస్టులపై విష ప్రచారం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని సింగారం గ్రామ పార్టీ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ సాయుధ పోరాట ఘటాన్ని ముస్లిం రాజులపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. మూడో సారి అతికష్టంపై కూటమిలో అధికారంలోకి ప్రజాస్వామిక, ప్రగతిశీల వాధులపై దాడులకు పాల్పడుతుందన్నారు. అనంతరం మహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా కొండెమోని బక్కయ్య ఎన్నిక య్యాడు. అనంతరం బస్టాండ్‌లో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలింగయ్య, చంద్రునాయక్, నాయకులు చిన్న ఆంజనయ్య, బుచ్చయ్య, సుందరయ్య, నీలం పెద్ద అంతయ్య, చంద్రయ్య, అంతయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని 17వ వార్డుకు చెందిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను మంగళవారం ప్రకటనలో ఆ కాలనీ వాసులు వేడుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మట్టిరోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. తక్షణమే తమ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

బస్సుల రద్దుతో విద్యార్థుల అవస్థలు

ఉప్పునుంతల, సెప్టెంబర్ 10 : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని మొల్గర సమీపంలో గల దుందుభీ వాగు ఉధృత్తంగా ప్రవహించడంతో అచ్చంపేట నుంచి వయా ఉల్పర మీదుగా కల్వకుర్తికి వెళ్లే ఆర్టీసీ బస్సులను అర్థాంతరంగా రద్దు చేశారు. కాగా ఉప్పునుంతల మండల ప్రజలతోపాటు వంగూర్ మండలంలోని ఉల్పర, మిట్టసదగోడు, కోనాపూర్, ఎల్లికల్, రంగాపూర్ గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారు. ఈ రూటు అచ్చంపేట డిపో పరిధిలో ఉండటంతో అచ్చంపేట బస్సులు నడపకపోవడం వల్ల ఈ రూటు తమ పరిధిలో లేదని కల్వకుర్తి డిపో వారు పంతాలకు పోయి బస్సులను నడపడం లేదని ఆయా మండలాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యామ్నయ మార్గం ఉప్పునుంతల నుంచి కల్వకుర్తికి బస్సులు నడపాలని ఇరు మండలాల ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి పనులపై విచారణ

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 10 : కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ఈజీఎస్ ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు కూలి డబ్బులు రావడం లేదని గ్రామస్తులు చేసిన ఫిర్యాదుకు అధికారులు స్పందించి మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామంలో 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కూలీలకు డబ్బులు రావడంలేదని గతంలో డీఆర్డీవో పీడీకి ఫిర్యాదు చేయడంతో డీఆర్డీవో అంబుడ్స్‌పర్సన్ జంగయ్య విచారణ చేపట్టారు. కూలీలకు డబ్బుల చెల్లింపులో జాప్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్‌గౌడ్, శ్రీశైలం, బాధితులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి అభినందనలు

అచ్చంపేటరూరల్, సెప్టెంబర్ 10 : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మండలంలోని సింగారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపాల్‌నాయక్‌ను మంగళవారం గ్రామ యువకులు అభినందించి శాలువాతో సన్మానించారు. పేద విద్యార్థులకు అంకితభావంతో విద్యబుద్ధులు నేరుతున్న విధానాన్ని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో యువకులు శేఖర్ యాదవ్, అరుణ్, చంద్రు, ఉపాధ్యాయులు నరేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనాని కూల్చివేయాలి

బల్మూర్, సెప్టెంబర్ 10 : మండల కేంద్రమైన బల్మూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం పూర్తిగా శిథిలావస్థలో ఉండడంతో సంబంధిత అధికారులు వెంటనే కూల్చివేయాలని సీపీఎం నాయకులు శంకర్ నాయక్, లాలా అహ్మద్, ఆంజనేయులు, కృష్ణయ్య, మాశయ్య మంగళవారం కోరారు.

పాఠశాలలో కనీస వసతులు కల్పించాలి

ఉప్పునుంతల, సెప్టెంబర్ 10 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, లక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

తొలి ప్రైవేట్ స్పేస్‌వాక్

నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపిన 'స్పేస్ ఎక్స్'

కేప్ కెనావెరల్, సెప్టెంబర్ 10: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఖగోళ పరిశోధనా సంస్థ 'స్పేస్ ఎక్స్' సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. అంతరిక్షంలో తొలిసారి ప్రైవేట్ స్పేస్‌వాక్ నిర్వహించేందుకు 'పొలారిస్ డాన్' ప్రాజెక్టులో భాగంగా నలుగురు వ్యోమగాములను 'ఫాల్కన్-9' రాకెట్ ద్వారా రోదసిలోకి పంపింది. ప్రముఖ బిలియనీర్ జేర్డ్ ఇసాక్‌మన్, 'స్పేస్ ఎక్స్' ఇంజినీర్లు సారా గిల్లీ, అన్నా మెనోన్, అమెరికా వైమానికదళ మాజీ పైలట్ స్కాట్ కిడ్‌తో కూడిన ఈ రాకెట్ మంగళవారం తెల్లవారుజామున ఫ్లోరిడాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. 'పొలారిస్' ప్రాజెక్టులో చేపట్టే మూడు మానవసహిత రోదసి యాత్రల్లో ఇదే మొదటిది. ఈ యాత్ర అనుకున్నట్టుగా సాగితే బుధవారం లేదా గురువారం వారు స్పేస్‌వాక్ నిర్వహిస్తారు.

మహారాష్ట్రలో ఎన్నికల వేడి

- దీపావళి తర్వాత ఎన్నికలకు అవకాశం
- కసరత్తు ప్రారంభించిన ఎన్నికల సంఘం
- మహాయుతి వర్సెస్ మహా వికాస్ అఘాడీ
- రెండు కూటముల మధ్య హోరాహోరీ
- తేలనున్న శివసేన, ఎన్సీపీ భవిష్యత్తు
- సర్వేల్లో మహా వికాస్ అఘాడీకి మొగ్గు

ముంబై, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల హీట్ మొదలైంది. దీపావళి తర్వాత రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఈ నెల 13న జిల్లాల కలెక్టర్లతో ఈసీ సమీక్ష నిర్వహించనుంది. కాగా, అధికారాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో బీజేపీ, శివసేన(షిండే), ఎన్సీపీ(అజిత్)తో కూడిన మహాయుతి కూటమి ఎన్నికల బరిలో దిగుతున్నది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌ను కొనసాగించి రాష్ట్రంలో అధికారం దక్కించుకునేందుకు కాంగ్రెస్, శివసేన(ఠాక్రే), ఎన్సీపీ(శరద్ పవార్)తో కూడిన మహా వికాస్ అఘాడీ ప్రయత్నిస్తున్నది. దీంతో రెండు కూటముల మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో అధికారం ఎవరిదో నిర్ణయించడంతో పాటు శివసేన, ఎన్సీపీల భవిష్యత్తును కూడా తేల్చేయనున్నాయి. ఈ నేపథ్యంలో రెండు కూటములకు ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి.

ఏ ప్రాంతంలో ఎవరిది హవా?

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటికే సర్వేల జోరు మొదలయ్యింది. అయితే, పలు ప్రాంతాల్లో మహాయుతి, ఇంకొన్ని ప్రాంతాల్లో మహా వికాస్ అఘాడీకి సానుకూలత ఉన్నట్టు సర్వేలు చెప్తున్నాయి. విదర్భలోని 62 సీట్లలో మహా వికాస్ అఘాడీ అధిపత్యం ఉంటుందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఖాందేష్‌లోని 47 సీట్లలో రెండు కూటములకు సమానంగా విజయావకాశాలు ఉన్నాయని విశ్లేషిస్తున్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కంచుకోట అయిన థాణేతో పాటు కొంకణ్ బెల్ట్‌లోని 39 సీట్లలో మాత్రం మహాయుతి కూటమికి మొగ్గు కనిపిస్తున్నట్టు చెప్తున్నారు. థాణేలో షిండే వైపు నిలుస్తున్న మరాఠా ఓటర్లు ముంబైలో మాత్రం ఉద్ధవ్ ఠాక్రేకు అనుకూలంగా ఉన్నారని, ముంబై బెల్ట్‌లోని 36 నియోజకవర్గాల్లో మహాయుతిపై మహా వికాస్ అఘాడీకి స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పవార్ కుటుంబానికి పట్టున్న పశ్చిమ మహారాష్ట్రలోని 58 సీట్లతో పాటు, మరాఠ్వాడాలోని 46 స్థానాల్లో మహా వికాస్ అఘాడీకి సానుకూలత ఉన్నట్టు చెప్తున్నారు. మహాయుతి కంటే మహా వికాస్ అఘాడీకే రాష్ట్రంలో మొగ్గు కనిపిస్తున్నదని లోక్ పోల్ సర్వే పేర్కొన్నది.

లోక్‌సభ ఫలితాలు రిపీట్ అవుతాయా?

మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల్లో మహాయుతి కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కూటమి కేవలం 17 సీట్లతో సరిపెట్టుకోగా, మహా వికాస్ అఘాడీ 30 సీట్లు గెలుచుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత, శాంతిభద్రతలు దెబ్బతినడం, అధిక ధరలు, ఛత్రపతి శివాజీ విగ్రహం కూలడం, మరాఠాల రిజర్వేషన్ల ఉద్యమం, నిరుద్యోగం, మహారాష్ట్ర నుంచి పలు ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లిపోవడం వంటి అంశాలు మహాయుతి కూటమికి వ్యతిరేకంగా మారాయి. మరోవైపు మూడు పార్టీల మధ్య సమన్వయలేమి, సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకోలేకపోవడం వంటి అంశాలు మహా వికాస్ అఘాడీకి ప్రతికూలంగా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కేదార్‌నాథ్ మార్గంలో విరిగిన కొండచరియలు

ఐదుగురి మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: కేదార్‌నాథ్ వెళ్లే మార్గంలో భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడగా, ఐదుగురు యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం రాత్రి కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై సోన్‌ప్రయాగ, గౌరీకుండ్ మధ్య ఈ ఘటన చోటుచేసుకున్నది. కేంద్ర, రాష్ట్ర విపత్తు సహాయక బృందాలు అక్కడికి చేరుకొని, ఘటనాస్థలం నుంచి ఐదు మృతదేహాల్ని వెలికితీసినట్టు రుద్రప్రయాగ్ విపత్తు నిర్వహణ అధికారి నందన్ సింగ్ రాజ్వార్ చెప్పారు. శిథిలాల కింద మరికొంత మంది యాత్రికులు చిక్కుకుపోయి ఉండొచ్చునని పోలీసులు తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో వైష్ణో దేవి ఆలయాన్ని చేరుకునేందుకు కొత్తగా ఏర్పాటుచేసిన మార్గంలో సోమవారం కొండచరియలు విరిగిపడి ఇద్దరు మహిళా యాత్రికులు చనిపోయారు.

5 వేల సైబర్ కమెండోలు.. ఆన్‌లైన్ రిజిస్ట్రీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: సైబర్ భద్రతను మరింత పటిష్ఠం చేయడం కోసం కేంద్రం కీలక చర్యలు ప్రకటించింది. 5 వేల మంది సైబర్ కమెండోల నియామకం, వెబ్ ఆధారిత డాటా రిజిస్ట్రీ, సైబర్ నేరాల సమచారం పంచుకొనే పోర్టల్, జాతీయ అనుమానితుల రిజిస్ట్రీని ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలకు హద్దులు లేవని.. సైబర్ భద్రత లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని అన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన భారత సైబర్ నేరాల సహకార కేంద్రం(ఐ4సి) మొదటి వ్యవస్థాపక దినోత్సవంలో అమిత్ షా ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన సంబంధిత సంస్థల ప్రతినిధులతో సైబర్ నేరాల తగ్గింపు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

మహిళా అధికారిపై వింగ్ కమాండర్ లైంగిక దాడి!

- కేసు నమోదు చేసిన పోలీసులు
- విచారణకు ఆదేశించిన ఐఏఎఫ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: భారత వైమానిక దళంలోని ఉన్నత అధికారిపై అత్యాచారం ఆరోపణలు జమ్ముకశ్మీర్‌లో సంచలనం సృష్టించాయి. జమ్ముకశ్మీర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వింగ్ కమాండర్ తనపై లైంగిక దాడి చేయడమే కాక, మానసికంగా వేధిస్తున్నాడని మహిళా ఫ్లయింగ్ అధికారి ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు ఐఏఎఫ్ అంతర్గత విచారణకు ఆదేశించింది. జమ్ముకశ్మీర్‌లోని బుద్గాం పోలీసు స్టేషన్‌లో వింగ్ కమాండర్‌పై కేసు నమోదు చేశారు. బాధితురాలి కథనం ప్రకారం ఈ ఘటన 2023, డిసెంబర్ 31న న్యూఇయర్ వేడుకల్లో జరిగింది. ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన పార్టీలో ఆ అధికారి తన గదిలో లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపించారు.

తోడేళ్ల భరతం పడుతున్నారు

ఉత్తర ప్రదేశ్‌లోని భరూచ్‌లో మనుషుల ప్రాణాలను హరిస్తున్న తోడేళ్ల వేట కొనసాగుతున్నది. అటవీ శాఖ అధికారులు స్థానికుల సహాయంతో మంగళవారం వలపన్ని ఒక తోడేలును ఇలా బంధించారు. మిగతా వాటి కోసం వేట కొనసాగుతోంది.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia

దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు నం. 06/2024-25

Sr.DEE/TR/HYB

PUB/0895

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/ హైదరాబాద్ వారు టెండరు నం. **06/2024-25/Sr.DEE/TR/HYB,** ముగింపు తేది **03-10-2024న 15.00 గంటల** వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయాలి. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు మరియు ఏదైనా స్వీకరించబడిన మాన్యువల్ ఆఫర్ తిరస్కరించబడుతుంది.

క్ర.సం. 1, **పని వివరణ: టెండరు నం.06/2024-25/Sr.DEE/TR/HYB: హైదరాబాద్ డివిజన్**-పాండురంగస్వామి రోడ్డు (PASR) వద్ద అదనపు లూప్‌లైన్ ఏర్పాటు-ఎలక్ట్రికల్ TRD అరేంజ్‌మెంట్స్.

సుమారు వ్యయం (రూ): రూ. 2,26,68,256.66/-, **బయానా (రూ):** రూ. 2,63,400.00, **పూర్తిచేయుకాలం:** 6 నెలలు, **ముగింపు తేది:** 03-10-2024.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు ప్రదేశం: సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/హైదరాబాద్, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500025

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్

A1156 **ట్రాక్షన్, హైదరాబాద్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

సమాన అవకాశాలు ఉంటే

రిజర్వేషన్లు రద్దు

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్య

వాషింగ్టన్, సెప్టెంబర్ 10: అందరికీ సమానమైన అవకాశాలు ఉన్నప్పుడు రిజర్వేషన్లు రద్దు చేయడం గురించి ఆలోచిస్తామని, ఇప్పుడు భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లేవని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ విద్యార్థులతో ఆయన మాట్లాడారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల జనాభా 90 శాతం ఉందని, కానీ దేశంలోని మొదటి 200 వ్యాపారుల్లో, అత్యున్నత న్యాయస్థానాల్లో, మీడియాలో వీరి భాగస్వామ్యం దాదాపు శూన్యమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో 78 మంది కార్యదర్శులు ఉంటే వీరిలో ఒకే ఒక్క గిరిజనుడు, ముగ్గురు దళితులు, ముగ్గురు ఓబీసీలు, ఒక్క మైనారిటీ మాత్రమే ఉన్నారని అన్నారు. కులగణన ద్వారానే దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల స్థితిగతులు తెలుస్తాయని పేర్కొన్నారు.

రాహుల్ వ్యాఖ్యలపై వివాదం

వర్జీనియాలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదంగా మారాయి. 'ఇవాళ భారత్‌లో పోరాటం రాజకీయాల కోసం కాదు. ఒక సిక్కు టర్బన్ ధరించి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతిస్తారా అనే దానిపై పోరాటం జరుగుతున్నది. అన్ని మతాల కోసం జరుగుతున్న పోరాటం ఇది' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురి తప్పుబట్టారు. రాహుల్ మాట్లాడిన భాష ఖలిస్థానీ వేర్పాటువాది గురుత్వంత్ సింగ్ పన్నూ భాషను పోలి ఉందని ఆయన ఆరోపించారు.

సుప్రీం ఆదేశాలను ధిక్కరించి..!

- నిరసనలు కొనసాగిస్తున్న కోల్‌కతా జూనియర్ డాక్టర్లు
- చర్చలకు రావాలంటూ సీఎం మమతా బెనర్జీ ఆహ్వానం

కోల్‌కతా, సెప్టెంబర్ 10: కోల్‌కతా ఆర్‌జీ కర్ దవ